# విశ్వమానవరాగం
# లోహియా మానసగానం

## (రామ్ మనోహర్ లోహియా ప్రసంగాలు)

---

అనువాదం

రావెల సాంబశివరావు

ఎమెస్కో

Viswamaanavaragam Lohia maanasagaanam
(Speeches of Ram Manohar Lohia)
- Ravela Sambasiva Rao

**విశ్వమానవరాగం - లోహియా మానసగానం**
**(రామ్ మనోహర్ లోహియా ప్రసంగాలు)**
**- రావెల సాంబశివరావు**

సంపాదకులు
**డి. చంద్రశేఖర రెడ్డి**


ముద్రణ
**సెప్టెంబరు, 2021**

ముఖచిత్రం : **గిరిధర్ గౌడ్**

ISBN : 978-93-91517-10-6

మూల్యం : **రూ 120/-**

ప్రింటర్స్
**రైతునేస్తం ప్రెస్**
హైదరాబాద్

ప్రచురణ
**ఎమెస్కో బుక్స్ ప్రై. లి.**
1-2-7, బానూ కాలనీ
గగన్‌మహల్ రోడ్, దోమలగూడ
హైదరాబాద్ - 500 029
ఫోన్ & ఫ్యాక్స్ : 040-23264028
e-mail : emescobooks@yahoo.com,
www.emescobooks.com

బ్రాంచ్ ఆఫీసు
**ఎమెస్కో బుక్స్ ప్రై. లి.**
33-22-2, చంద్రం బిల్డింగ్స్
సి.ఆర్. రోడ్, చుట్టుగుంట
విజయవాడ-520004, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ : 0866-2436643
e-mail : emescovja@gmail.com
e-mail: sahithi.vja@gmail.com

# విషయసూచిక


| | | |
|---|---|---|
| i. | లోహియా ఆలోచనా స్రవంతిలో విమర్శనాత్మక దృక్కోణం<br>– ఎబికె ప్రసాద్ | 7 |
| ii. | ఈ దేశపు గాయాలు బాగా తెలిసిన చింతనాశీలి,<br>సామాజిక శాంతి విప్లవకారుడు – డా॥ రామ్ మనోహర్ లోహియా<br>– డా॥ అవధానం రఘు కుమార్ | 11 |
| iii. | చావుపుట్టుకలే ఆయనవి, బతుకంతా ప్రపంచానిది<br>– మోతే గంగారెడ్డి | 17 |
| iv. | అనువాదకుని ఉల్లేఖనం | 25 |
| 1. | ఒక తాత్విక ప్రతిపాదన | 29 |
| 2. | భౌతికం – పారలౌకికం | 48 |
| 3. | అమూర్తం – మూర్తం | 57 |
| 4. | సమానత్వం అంటే | 72 |
| 5. | విశ్వమానసం – కొన్ని మౌలిక అంశాలు | 93 |
| 6. | హిందూ మతం | 99 |
| 7. | సిద్ధాంత చర్చ | 114 |
| 8. | సరికొత్త సమాకలనం | 120 |
| 9. | నియమాల నివేదిక | 141 |
| | అనుబంధం | 162 |

# లోహియా ఆలోచనా ప్రవంతిలో విమర్శనాత్మక దృక్కోణం

"జీవితంలోని విలువలన్నీ తారుమారైపోయాయి. ఉన్నత కులాలవారు సంస్కారం ఉన్న కుతంత్రపరులుగాను, బడుగు కులాలవారేమో మార్పు ఎరుగని జీవచ్ఛవాలుగానూ బతుకులీడుస్తున్నారు. దేశంలో మేధావుల్ని గుర్తించడానికి కొలబద్దగా విజ్ఞాన సంపాదనను గుర్తించడానికి బదులు మాటల్లోని సొంపులు, సొగసులు మాత్రమే కొలబద్దలుగా తీసుకోవడం జరుగుతోంది. నిర్మోహమాటం, నిర్భయం అనే సుగుణాలకన్నా చాకచక్యం, పైకి విధేయత, చాటుమాటు వ్యవహారాలు ఔన్నత్యానికి చిహ్నాలుగా తయారయ్యాయి. రాజకీయ జీవితంలో బొంకులకు గొప్ప గౌరవస్థానం లభించింది. సంకుచిత తత్వం, స్వార్థం, బొంకు– ఈ దారుణాలను గొప్పదనంగాను, మార్పును అడ్డుకునే 'గొప్ప' శక్తిగాను కులవ్యవస్థ తయారైంది. భారత పౌరులు తమ స్వదేశంలోనే పరాయివారుగా చూపబడుతున్నారు. వారి భాషలూ అణచివేతకు గురైనాయి".

ఇంతకూ మానవ మేధస్సును పదునెక్కించి, ఉడికించే ఈ మాటలన్నది ఎవరో కాదు, కారల్‌మార్క్సును ప్రేమించే భారత సోషలిస్టు అగ్రనాయకులలో ఒకరైన రామమనోహర్ లోహియా. 1949 నుంచి 1963 దాకా ఆయన వివిధ సందర్భాలలో భారతదేశంలోని పలుప్రాంతాల పర్యటనల సందర్భంగా అనేక జాతీయ, అంతర్జాతీయ విషయాలపైన విమర్శనాత్మక, విశ్లేషణాత్మక దృక్కోణం నుంచి చేసిన ప్రసంగాలకు రావెల సాంబశివరావు చేసిన తెలుగు అనువాదం ఇది. లోహియా విశిష్ట ఆంగ్ల రచనలను అనువదించడంలో అనువాదకులు రావెల సాంబశివరావు చాలా వరకు న్యాయం చేయగలిగారు.

లోహియా మౌలిక శిష్ట భాషాప్రసంగాలకు అనువాదకులు "విశ్వమానవ రాగం – లోహియా మానసగానం" అని నామకరణం చేశారు. ఈ గ్రంథంలోని వ్యాసాలు ప్రధానంగా "మార్క్స్–గాంధీ అండ్ సోషలిజం" అనే గ్రంథం లోనివే అయినా "విల్ టు పవర్" అనే మరో విశిష్ట సంపుటి (1956)లోని పెక్కు ప్రాపంచిక విషయాలపై సోషలిస్టు సిద్ధాంత ఆలోచనా పునాది పూర్వరంగం నుంచి చేసిన విశిష్టమైన స్వతంత్ర పరిశీలనలు,